సాక్షి శ్రీకాకుళం

సోమవారం । 1 । జనవరి । 2024



కొత్త ఆశలతో..

ఎల్.ఎన్.పేట: కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ లక్ష్మీనర్సుపేట గ్రామానికి చెందిన సైకత శిల్పి తరణీ ప్రసాద్ మిశ్రా వంశధార నదీ తీరంలో ఆదివారం రూపొందించిన సైకత శిల్పం ఆకట్టుకుంది. సరికొత్త ఆశలతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.



శుభాలు కలగాలంటూ..

ఆమదాలవలస రూరల్: నూతన ఏడాది సందర్భంగా గాజులకొల్లివలస గ్రామం సమీపంలో సంగమేశ్వర ఆలయం వద్ద సైకత శిల్పి గేదెల హరికృష్ణ ఇసుకతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన ఏడాదిలో అందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

సూక్ష్మ సందేశం..



కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ గాంధీనగర్‌కు చెందిన సూక్ష్మ కళాకారుడు కొత్తపల్లి రమేష్ ఆచారి బియ్యపు గింజంత ఆకారంలో బంగారపు 2024ను తయారు చేశారు. సూది మొనపై దాన్ని పెట్టి అబ్బురపరిచారు. దీని తయారీకి గంట సమయం పట్టినట్టు తెలిపారు.


ప్రగతి దిశలో పయనించాలి



కొత్త ఏడాదిలో జిల్లా ప్రగతి దిశలో పయనించాలి. సీఎం వైఎస్ జగన్ ఆలోచనలకు జిల్లా యంత్రాంగం సహకరించి శ్రీకాకుళాన్ని ముందుకు తీసుకెళ్లాలి.

– తమ్మినేని సీతారాం, స్పీకర్

జీవితాల్లో వెలుగులు



నవరత్నాలతో జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు వచ్చాయి. సీఎం వైఎస్ జగన్ సారథ్యంలో రాష్ట్రం మరింత ప్రగతి సాధించాలి.

– ధర్మాన ప్రసాదరావు, రెవెన్యూ మంత్రి

విజయాలు సిద్ధించాలి



జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు. కొత్త ఏడాదిలో ప్రజలకు అన్నింటా విజయాలు సిద్ధించాలి.

– సీదిరి అప్పలరాజు, మత్స్యశాఖ మంత్రి


ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



నూతన ఏడాదిలో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి. సీఎం వైఎస్ జగన్ 2024లో మరిన్ని కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు చేయాలి.

– పిరియా విజయ, జెడ్పీ చైర్‌పర్సన్, శ్రీకాకుళం

సుఖసంతోషాలు వర్ధిల్లాలి



కొత్త సంవత్సరంలో జిల్లా ప్రజలకు శుభాలు కలగాలి. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి.

– ధర్మాన కృష్ణదాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు

● సుస్వాగత గీతిక



సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం: జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ కూడలి వద్ద అర్ధరాత్రి 12గంటలకు యువత కోలాహలం

పాత క్యాలెండర్‌తో పన్నెండు నెలల సావాసం ముగిసింది. ఇంటి గోడతో కొత్త రంగుల క్యాలెండర్ నేస్తరికం కట్టింది. గత ఏడాది కాలంగా చూసిన విజయాలు, అపజయాలు, సుఖాలు, దుఖాలు జ్ఞాపకాలైపోయాయి. కొత్త ఆశలు, ఆశయాలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నాయి. సంక్షేమ గీతికలు ఊరూరా ప్రతిధ్వనించాలని, ప్రగతి దీపికలు ఇంటింటా ప్రకాశించాలని జిల్లా వాసులు ఆకాంక్షిస్తున్నారు.

–సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం

భోగభాగ్యాలు ఇవ్వాలి



నూతన ఏడాదిలో ప్రతి కుటుంబం ఆర్థికంగా ప్రగతి పథంలో నిలవాలి. 2024 జిల్లా ప్రజలకు భోగభాగ్యాలను అందించాలి.

– శ్రీకేష్ బి.లాఠకర్, కలెక్టర్

అందరికీ మంచి జరగాలి



జిల్లా ప్రజలందరికీ 2024లో మంచి జరగాలి. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోండి. నేడు పోలీసు స్పందన ఉండదు. గమనించాలి

– జీఆర్ రాధిక, ఎస్పీ

ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా అడ్డయ్య

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఎకనామిక్స్ సీనియర్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్యను నియమిస్తూ ఆదివారం వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు ఉత్తర్వులు జారీ చేశారు. సీహెచ్ఏ రాజేంద్ర ప్రసాద్ పదవీ కాలం ముగియడంతో అడ్డయ్యను ఇన్‌చార్జిగా నియమించారు.

కళలకు సహకారం అవసరం



కళాకారులను సత్కరిస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం కల్చరల్: కళలకు సహకారం ఎంతో అవసరమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. అరసవల్లిలోని సూర్యనారాయణస్వామి దేవస్థానం, సుమిత్రా కళాసమితి సంయుక్త ఆధ్వర్యంలో వారం రోజులుగా వైజయంతి మండపంపై జరుగుతున్న సంగీత, నాటక, నాదస్వర కచేరి ప్రదర్శనల ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. శ్రీలంక నుంచి ప్రదర్శన ఇచ్చేందుకు వచ్చిన విద్వాంసులను ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా శ్రీలంకకు చెందిన పి.ఎస్.లమురుగన్, కె.పి.కుమరన్‌లు హృద్యమైన ప్రదర్శన చేశారు. వీరికి మృదంగ సహకారాన్ని కె.జి.కల్యాణ సుందరం, వి.ఎన్.గణేష్‌లు అందించారు. ముందుగా టీటీడీ ఆస్థాన విద్వాంసులు నర్సిపురం సురేష్, సురవరపు విజయకుమార్, శ్రీనుల నాదస్వర కచేరి కూడా జరిగింది.

మద్యం విక్రయాల నిబంధనల్లో మార్పు

శ్రీకాకుళం క్రైమ్ : నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో విక్రయాల సమయం నేడు అర్ధరాత్రి 12 గంటల వరకు పెంచినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి.సుబ్బారావు ఆదివారం తెలిపారు. బార్ అండ్ రెస్టారెంట్లకు ఈవెంట్ పర్మిట్స్, ఇన్ హౌస్ లైసెన్సుల కింద అర్ధరాత్రి ఒంటి గంట వరకు విక్రయాలు చేసుకోవచ్చని, ఈ నిబంధన ఒక్క రోజుకే వర్తిస్తుందని స్పష్టం చేశారు.

సమయపాలన ఉల్లంఘించినా, బ్రాండ్ మిక్సింగ్, కల్తీ మద్యం జరిపినా, ఎన్డీపీఎల్ మద్యం బార్లలో అమ్మినా, పార్సిల్ సేల్స్ జరిపినా లైసెన్సులు నిలిపివేస్తామన్నారు.

ఉత్తరాంధ్రకు రైలు సర్వీసులు పెంచాలి

● స్పీకర్ తమ్మినేని సీతారాం



మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆమదాలవలస: ఉత్తరాంధ్రకు రైల్వే సేవలు మరింతగా విస్తరించాలని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. శ్రీకాకుళం రోడ్డు(ఆముదాలవలస) రైల్వే స్టేషన్‌లో ఆదివారం అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆయన జెండా ఊపి ప్రారంభించారు. బెంగాల్‌లో మాల్డా టౌన్ నుంచి కర్ణాటక రాష్ట్రం బెంగళూరు వరకు ఈ రైలు ఉపయుక్త కరంగా నిలుస్తుందని అన్నారు. చక్కటి సదుపాయాలతో రైలును తీర్చిదిద్దారని ప్రశంసించారు. అదే సమయంలో ఈస్ట్ కోస్ట్ రైల్వే డీఆర్ఎంకు పలు సూచనలు చేశారు. ఆమదాలవలస ఆర్ఎస్‌కు రావాల్సిన బకాయిలు, ఫ్లై ఓవర్ నిర్మాణం, అండర్ టన్నెల్, ఫుట్‌పాత్ బ్రిడ్జి తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్ తదితరరులు పాల్గొన్నారు.

క్రమ సంఖ్య	వివరాలు	సాధించిన ప్రగతి భౌతికం	సాధించిన ప్రగతి ఆర్థికం (కోట్లలో)
1	జిల్లాలో 49030 మహిళా స్వయం సహాయక సంఘాలు మరియు 5,60,797 సంఘ సభ్యులు కలరు		
2	బ్యాంకు లింకేజి	7482	480.47
3	వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక క్రింద లబ్ధి పొందిన కుటుంబాలు (నెలకు)	321967	87.30
4	వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ పథకం క్రింద లబ్ధి పొందిన సంఘాలు (మూడు విడతలలో)	47359	146.70
5	వై.ఎస్.ఆర్. ఆసరా క్రింద మూడు విడతలుగా విడుదల చేసిన మొత్తము	38792	843.96
6	వై.ఎస్.ఆర్ చేయూత లబ్ధిదారులకు మూడు విడతలలో విడుదల చేసిన మొత్తము (ఒక్కొక్కరికి రూ.18750/-లు చొప్పున)	170208	852.60
7	వై.ఎస్.ఆర్. చేయూత లబ్ధిదారుల ద్వారా ప్రారంభించిన కిరాణా	2914	29.14
8	వై.ఎస్.ఆర్. చేయూత లబ్ధిదారుల ద్వారా ప్రారంభించిన మహిళా మార్ట్	2	0.42
9	స్త్రీ నిధి ద్వారా లబ్ధిపొందిన సభ్యుల సంఖ్య as on date	17508	113.52
10	ఉన్నతి (SCSP/TSP) పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాల సంఖ్య	175	1.23
11	జగనన్న తోడు పథకం ద్వారా లబ్ధి పొందిన కుటుంబాలు (ఏడు విడతలు)	87815	89.21
12	వై.ఎస్.ఆర్. భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య (2022-23) (సహజముగా మరణించిన కుటుంబాలు)	692	6.92
13	వై.ఎస్.ఆర్. భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య 2022-23 (ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలు)	175	8.70
14	వై.ఎస్.ఆర్. భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య (2023-24 సహజముగా మరణించిన కుటుంబాలు)	00	00
15	వై.ఎస్.ఆర్. భీమా క్రింద లబ్ధిపొందిన లబ్ధిదారుల సంఖ్య (2023-24 ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలు)	55	2.75
16	పెరటి కోళ్ల పెంపకం	1095	4.35
17	రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఇచ్చిన బ్యాంకు లింకేజి	135	1.39
18	మునగ నర్సరీ యూనిట్స్	21	--
19	ప్రధాన మంత్రి -సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమ క్రమబద్ధీకరణ పథకం (PMFME)	97	2.34
20	Lower Order Enter Prises గుర్తించినవి	766	3.06
21	డ్వాక్రా బజార్ స్టాల్స్ / అమ్మకాలు (7 రోజులు)	44 స్టాల్స్	0.42
22	జీవన జ్యోతి (HIV effected children)	100	0.11
23	SEEDAP 6 జాబ్స్ ట్రైనింగ్ సెంటర్స్ ద్వారా ట్రైనింగ్ పొందిన వారు	343	--
24	SEEDAP జాబ్స్ Placements 2023-24	252	--
25	9 జాబ్ మేళాల ద్వారా ఇచ్చిన డైరెక్ట్ ప్లేస్‌మెంట్స్	325	--

- పథకం ప్రారంభం నుండి జారీ చేసిన జాబ్ కార్డుల సంఖ్య (లక్షలలో) : 4.32
- ప్రస్తుతము పనికి హాజరైన జాబ్ కార్డులు సంఖ్య (లక్షలలో) : 3.85
- ప్రస్తుతము పనికి హాజరైన వేతనదారుల సంఖ్య (లక్షలలో) : 6.13
- పని కల్పించిన కుటుంబాల సంఖ్య (లక్షలలో) : 3.28
- పని కల్పించిన వేతనదారుల సంఖ్య (లక్షలలో) : 4.81
- సరాసరి పని కల్పించిన కుటుంబాల సంఖ్య : 50.41

లేబర్ బడ్జెట్

- ఆమోదించబడిన లేబర్ బడ్జెట్ మార్చి 2024 వరకు (లక్షలలో) : 201.93
- కల్పించిన పనిదినాలు తేది 21.12.2023 వరకు (లక్షలలో) : 165.28
- లేబర్ బడ్జెట్‌కు చేరువైన ప్రగతి శాతం తేది 28.11.2023 : 81.84
- వేతన రూపములో ఖర్చు కాబడిన మొత్తము (రూ.కోట్లలో) : 417.51
- సామాగ్రి రూపములో ఖర్చు చేయవలసిన మొత్తము (రూ.కోట్లలో) : 278.34
- నేటి వరకు చేసిన మొత్తము ఖర్చు (వేతన+సామాగ్రి+కంటిన్జెంట్) (రూ.కోట్లలో) : 557.39
- హౌసింగ్ (90 రోజుల పని కల్పన) మంజూరైన ఇండ్ల సంఖ్య : 25277

* పనిదినాల కల్పనలో రాష్ట్రంలో శ్రీకాకుళం జిల్లా ప్రథమ స్థానం *
* వేతనము రూపేణా చెల్లింపువేయుటలో రాష్ట్ర స్థాయిలో శ్రీకాకుళం జిల్లా ప్రథమస్థానం *

అమృత్ సరోవర్ చెరువుల అభివృద్ధి

- మంజూరైన పనులు : 86
- పనులు పూర్తి కాబడిన చెరువుల సంఖ్య : 86

ప్లాంటేషన్ ప్రోగ్రాం

- హార్టికల్చర్ ప్రోగ్రాంలో మంజూరైన విస్తీర్ణం (ఎకరాలలో) : 1106.20
- ఎవెన్యూ ప్లాంటేషన్ (రోడ్లు మరియు కాలువ గట్ల వెంబడి) మంజూరైన (కి.మీ.) : 75.03
- మునగ ప్లాంటేషన్ (ఎకరాలలో) : 83.14
- బ్లాక్ ప్లాంటేషన్ సంఖ్య (ఎకరాలలో) : 469.79
- ప్రభుత్వ స్థలములలో మొక్కల పెంపకము సంఖ్య : 118

శ్రీ జి.వి.చిట్టి రాజు, పథక సంచాలకులు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ

- 15వ ఆర్థిక సంఘం నిధులు 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి 2022-23 సంవత్సరం వరకు జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం పద్దునకు టైడ్ గ్రాంట్ క్రింద 29.44 కోట్లు మరియు అన్ టైడ్ గ్రాంట్ క్రింద 23.86 కోట్లు వెరశి మొత్తము 53.30 కోట్లు నిధులు మంజూరు కాబడినవి.
- 15వ ఆర్థిక సంఘం నిధులు 2020-21 నుండి 2022-23 సంవత్సరం వరకు 15.85 కోట్లు అంచనా విలువలతో జిల్లాలో గల గ్రామాలలో డ్రైనేజీ కొరకు మరియు ఇతరమైన 471 పనులు మంజూరు చేయడమైనది. మరియు 2023-24 సంవత్సరమునకు ఇప్పటి వరకు 11.61 కోట్ల అంచనా విలువలతో జిల్లాలో గల గ్రామాలలో శానిటేషన్ కొరకు 363 పనులు మంజూరు చేయడమైనది.
- 15వ ఆర్థిక సంఘం నిధులు 2021-22 సంవత్సరమునకు గాను జిల్లాలో గల 38 CPWS స్కీంల నిర్వహణ కొరకు 24.84 కోట్లు మంజూరు చేయడమైనది.
- 15వ ఆర్థిక సంఘం నిధులు 2022-23 సంవత్సరమునకు గాను జిల్లాలో గల 38 CPWS స్కీంల నిర్వహణ కొరకు 27.52 కోట్లు మంజూరు చేయడమైనది.
- 15వ ఆర్థిక సంఘం నిధులు నుండి 2020-21 నుండి 2022-23 వరకు CPWS స్కీములతో సహా 375 పనులకు గాను 17.52 కోట్లు మరియు 2023-24 సంవత్సరంలో 247 పనులకు గాను 11.38 కోట్లు బిల్లులు చెల్లింపు చేయడం జరిగినది.
- 15వ ఆర్థిక సంఘం నిధులు 2020-21 ఆర్థిక సంవత్సరం నుండి 2022-23 ఆర్థిక సంవత్సరం వరకు గాను ఉమ్మడి జిల్లాలో గల 38 మండల ప్రజా పరిషత్ పద్దులకు టైడ్ గ్రాంట్ క్రింద 29.44 కోట్లు మరియు అన్‌టైడ్ గ్రాంట్ క్రింద 23.80 కోట్లు వెరశి మొత్తము 53.24 కోట్లు మంజూరు చేయడమైనది.
- జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం, శ్రీకాకుళం ప్రాంగణములో 15వ ఆర్థిక సంవత్సరం నిధుల నుండి 20 సోలార్ లైట్లు ఏర్పాటు చేయబడినవి.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం కార్యాలయం మరియు సమావేశ మందిరమునకు 60 KW Grid Solar Roof Top System పనిని రూ. 40.24 లక్షల అంచనా విలువలతో మంజూరు చేసి, మొదటి విడతగా రూ. 20.12 లక్షల రూపాయిలు బిల్లులు చెల్లింపు చేయడమైనది.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం సాధారణ నిధుల నుండి 2022-23 సంవత్సరమునకు గాను 4.84 కోట్లు అంచనా విలువలతో వివిధ పద్దుల క్రింద 126 పనులు మంజూరు చేయబడినవి. మరియు 2023-24 సంవత్సరమునకు గాను ఇప్పటి వరకు 6.80 కోట్ల అంచనా విలువలతో వివిధ పద్దుల క్రింద 166 పనులు మంజూరు చేయబడినవి. మరియు 15 శాతం షెడ్యూలు కులముల EMF గ్రాంటు నుండి 19 పనులకు గాను రూ. 1.05 కోట్లు, 6 శాతం షెడ్యూలు తెగల EMF గ్రాంటు నుండి 11 పనులకు రూ. 0.43 కోట్లు మరియు 15 శాతం స్త్రీ శిశు సంక్షేమ నిధుల నుండి 6 పనులకు గాను రూ. 0.185 కోట్లు మంజూరు చేయడమైనది.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళంనకు సంబంధించి 2022-23 సంవత్సరంనకు అంచనా బడ్జెట్‌లో 1260.16 కోట్లు ఆదాయముగా చూపి, వివిధ పద్దులకు అంచనా బడ్జెట్ కేటాయింపులు 1102.95 కోట్లు చేయబడి మిగులు అంచనా బడ్జెట్ 157.21 కోట్లుగా చూపడమైనది.
- శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం భవనం శిథిలావస్థలో ఉన్నందున జిల్లా ప్రజా పరిషత్ ఆవరణలో కొత్త జిల్లా పరిషత్ కార్యాలయం భవనము నిర్మించుటకు తగు చర్యలు తీసుకొనబడుచున్నవి.
- శ్రీకాకుళం జిల్లాలో సరైన భవన సౌకర్యాలు లేని శిథిలావస్థలో గల 12 మండల ప్రజా పరిషత్‌లకు నూతన భవనములు మంజూరు చేయుట కొరకు ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు సమర్పించబడినవి.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం యాజమాన్యములో వివిధ హోదాలలో పనిచేసి మరణించిన ఉపాధ్యాయ/ఉపాధ్యాయేతర ఉద్యోగుల కుటుంబసభ్యులలో ఒకరికి సాంఘిక భద్రతా పథకం క్రింద 78 మందికి వివిధ కేడర్లలో ఉద్యోగ నియామకాలు చేయుట జరిగినది. మరియు బ్యాక్‌లాగ్ నియామకాలు కూడా 03 ఇవ్వుట జరిగినది.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం యాజమాన్యంలో గల వివిధ కేడర్లలో 32 మంది ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వుట జరిగినది.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం యాజమాన్యంలో నైట్ వాచర్ కేడర్ నుండి ఆఫీస్ సబార్డినేట్‌గా 5 మంది ఉద్యోగులకు కన్వర్షన్ చేయుట జరిగినది.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం యాజమాన్యంలో పరిపాలనాధికారి కేడర్ నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులుగా ముగ్గురికి పదోన్నతి కల్పించడం జరిగింది.
- జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం యాజమాన్యంలో 2022-23 సంవత్సరంలో చేపట్టిన బదిలీలలో వివిధ కేడర్లలో గల 378 మంది ఉద్యోగులకు మరియు 2023-24 సంవత్సరంలో చేపట్టిన బదిలీలలో వివిధ కేడర్లలో గల 51 మంది ఉద్యోగులకు పారదర్శకముగా, నిష్పాక్షికముగా బదిలీలు చేయుట జరిగినది.
- శ్రీకాకుళం జిల్లాలో గల 38 మండలాలలో వ్యవసాయ అనుబంధం, హార్టికల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు చేయడమైనది.
- జిల్లాలో Rural Tourism, Temple Tourism లను అభివృద్ధి పరచుటకు గాను, జిల్లాలో గల ప్రకృతి సహజ సిద్ధమైన అందాలను ప్రజలకు చూపించాలనే ఆకాంక్షతో ప్రతిపాదనలు తయారు చేయుటకు తగు చర్యలు తీసుకొనబడుచున్నవి.
- జిల్లాలో మహిళా సాధికారతను సాధించే దిశగా జిల్లాలో గల మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులను పారిశ్రామిక వేత్తలుగా తయారుచేసి వారి జీవన స్థితి గతులను పెంచే విధముగా తగు ప్రణాళికలు తయారు చేయుటకు తగు ప్రతిపాదనలు మరియు చర్యలు చేపట్టబడుచున్నవి.

శ్రీ ఆర్.వెంకట్రామన్, ముఖ్య కార్య నిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం. శ్రీమతి పిరియా విజయ, చైర్‌పర్సన్, జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం

సంఖ్య	రైతు ద్వారా క్రింద సేవలు పెట్టినట్లయితే-ప్రభుత్వం ఆమోదించిన రేట్లు		రేటు		
1.	గోనె సంచుల వినియోగానికి-ఒక సంచికి (80కేజీ)		రూ.6.78	శ్రీకాకుళం	టెక్కలి పలాస
2.	లేబర్ (హమాలీ) చార్జీలు క్వింటాలుకు		రూ.17.17		
3.	రవాణా చార్జీలు	0-8 ఒక క్వింటాలుకు		రూ.30.00	రూ.28.00
		8-20 అదనంగా		రూ.0.70	రూ.0.70
		20-40 ఒక కిలోమీటరు		రూ.0.65	రూ.0.65
		40-80 ఒక కిలోమీటరు		రూ.0.60	రూ.0.60
		80 పైబడి		రూ.0.50	రూ.0.55

మద్దతు ధర

ధాన్యం రకం	కనీస మద్దతు ధర క్వింటాల్ (100కేజీ) లకు	80 కేజీలకు
1. సాధారణ రకము (కామన్)	రూ. 2183	రూ.1746.40
2. గ్రేడ్ ఎ రకము	రూ. 2203	రూ.1762.40

మద్దతు ధర పొందుటకు పాటించవలసిన నాణ్యతా ప్రమాణాలు

నాణ్యతా ప్రమాణాలు	కేంద్ర ప్రభుత్వం వారు అనుమతించిన గరిష్ఠ శాతం గ్రేడ్ ఎ	కామన్
1. వ్యర్థ పదార్థాలు ఎ) మట్టి, రాళ్ళు, పెళ్లలు మొ॥	1.0%	1.0%
బి) చెత్త, తాలు మొ॥	1.0%	1.0%
2. చెడిపోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యం	5.0%	5.0%
3. పరిపక్వము కాని, ముడుచుకుపోయిన, వంకర తిరిగిన ధాన్యపు గింజలు	3.0%	3.0%
4. (ఎ గ్రేడు రకం కొనుగోలులో) తక్కువ శ్రేణి ధాన్యపు గింజలు కల్తీ శాతం	6.0%	----
5. తేమ లేక నెమ్ము	17.0%	17.0%

చెడిపోయిన, మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యపు గింజలు 4% మించరాదు

టోల్ ఫ్రీ నెంబరు : 1902 or 155251

ప్రధాన కార్యాలయ కంట్రోల్ రూమ్ నెం. 1800 425 1903

జిల్లా కంట్రోల్ రూం నెంబరు.
1. 08942-226526
2. 99634 79141

శ్రీ శ్రీకేష్ బి.లాఠకర్, IAS కలెక్టరు, శ్రీకాకుళం జిల్లా

శ్రీ మల్లారపు నవీన్, IAS సంయుక్త కలెక్టరు, శ్రీకాకుళం జిల్లా




















3 నుంచి 9 వరకు సిక్కోలు డ్వాక్రా బజార్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జనవరి 3న సిక్కోలు డ్వాక్రా బజారును ప్రారంభిస్తున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు డాక్టర్ డీవీ విద్యా సాగర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక ఏడు రోడ్ల కూడలి వద్ద గల నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేస్తామని, 9వ తేదీ వరకు ఉంటుందని, స్వయం సహాయక బృందాలు తయారుచేసిన ఉత్పత్తుల ప్రదర్శనతో పాటు విక్రయాలు ఉంటాయని పేర్కొన్నారు.













8.5 తులాల బంగారు ఆభరణాల చోరీ

మెళియాపుట్టి: గొప్పిలి గ్రామంలోని ఓ ఇంటిలో 8.5 తులాల బంగారు ఆభరణాలు చోరీచేసినట్లు ఆదివారం మెళియాపుట్టి పోలీసులకు సమాచారం అందింది. స్థానిక ఎస్‌ఐ రాజేష్ తెలిపిన వివరాల మేరకు.. గొప్పిలి గ్రామానికి చెందిన కోట్ని సోమేశ్వరరావు పదిరోజుల కిందట హైదరాబాద్ వెళ్లారు. ఆదివారం తిరిగి వచ్చారు. ఇంటిలోకి వెళ్లి చూస్తే సామాన్లన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలు, కప్ బోర్డులు తెరిచి ఉన్నాయని, పరిశీలిస్తే బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఇంటిని పరిశీలించి దర్యాప్తు మొదలుపెట్టారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఆమదాలవలస: ఆమదాలవలస నుంచి నరసన్నపేట వెళ్లే రహదారి సొట్టవానిపేట వద్ద ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరు మహిళలకు గాయాలయ్యాయి. ఆమదాలవలస ఎస్‌ఐ వై.కృష్ణ, పంతులపేట గ్రామస్తులు తెలిపిన ప్రకారం.. పంతులపేటకు చెందిన గొద్దు నర్సింగరావు(35) చొట్టవానిపేట డీజీఆర్‌నగర్ కాలనీలో తాపీ మేస్త్రిగా పనిచేస్తున్నారు. ఆదివారం పని ముగించుకుని మెట్టక్కివలస వైపుకు వస్తుండగా సొట్టవానిపేట జంక్షన్ వద్ద ఆయన బైక్‌ను కారు ఢీకొట్టింది. దీంతో ఆయన కిందపడిపోయారు. అదే సమయంలో అటుగా వస్తున్న ట్రాక్టర్ ఆయన మీద నుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. అదే ప్రమాదంలో మరో ఇద్దరు కూడా గాయపడ్డారు. క్షతగాత్రులను 108లో రిమ్స్‌కు తరలిస్తుండగా దారిలోనే నర్సింగరావు మృతి చెందారు. మృతునికి భార్య కల్యాణి, ఇద్దరు కుమార్తెలు సౌమ్య, నిఖిత ఉన్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ వై.కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో సింగర్ దుర్మరణం

మందస: అంబుగాం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కంచిలి మండలం జాడుపూడి గ్రామానికి చెందిన మునకల హేమసుందర్(42) అనే గాయకుడు మరణించారు. సంగీతానికి సంబంధించి సహచరులతో మాట్లాడడానికి మందస మండలానికి బైక్‌పై వచ్చిన ఆయన తిరుగు ప్రయాణంలో అంబుగాం రహదారిలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను వెనుక నుంచి బలంగా ఢీకొ న్నారు. తీవ్రంగా గాయపడిన ఆయనను 108లో హరిపురం ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయారు. ఆయన ఇది వరకు ఆర్మీలో పనిచేశారు. తర్వాతి నుంచి గాయకుడిగా రాణిస్తున్నారు. మృతునికి భార్య హైమావతి, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.